హౌసింగ్‌బోర్డు స్థలాల వేలం జరిగేనా?

- కోర్టు స్టే కారణంగా 9వ ఫేజ్‌లో ఆగిన ప్రక్రియ
- గుడులు, బడుల స్థలాలను ఎలా విక్రయిస్తారంటూ ఎమ్మెల్యే ఆగ్రహం
- బీఆర్‌ఎస్ శ్రేణులతో వేలం అడ్డుకోవాలని నిర్ణయం
- అయోమయంలో హౌసింగ్ బోర్డు అధికారులు



కేపీహెచ్‌బీ కాలనీ ప్రధాన ముఖద్వారం

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): హౌసింగ్ బోర్డు స్థలాలను విక్రయించాలనే బోర్డు అధికారుల నిర్ణయం కార్యరూపం దాల్చేనా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎమ్మెల్యేతో పాటు స్థానికులు హౌసింగ్ బోర్డు అధికారుల నిర్ణయాన్ని వ్యతిరేకించడమే కాకుండా వేలాన్ని అడ్డుకోవాలని అనుకుంటున్నారు. ఈ నేథ్యంలో ఈనెల 24న వెస్ట్రన్ డివిజన్‌లో 23, ఈనెల 30న నార్త్ డివిజన్‌లో ఏడు స్థలాలకు సంబంధించి కేపీహెచ్‌బీలోని హౌసింగ్‌బోర్డు ఫంక్షన్ హాల్లో జరగాల్సిన వేలం జరుగుతుందా.. లేదా అనే సందిగ్ధం నెలకొంది.

ఎమ్మెల్యే ఆగ్రహం నేపథ్యంలో..

హౌసింగ్‌బోర్డు స్థలాలను గతంలో బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలో ఉండగా పార్కులు, క్రీడా ప్రాంగణాలను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచనలతో అప్పటి మంత్రి కేటీఆర్ సహకారంతో కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, పగుడాల శిరీషబాబూరావు అభివృద్ధి చేయించుకున్నారు. ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హౌసింగ్‌బోర్డులో ఒక్క గజం అమ్మినా ఊరుకునే ప్రసక్తే లేదని, తమకు 10శాతం స్థలాలను అప్పగించిన తర్వాతే అమ్ముకోవాలని, లేదంటే వేలాన్ని అడ్డుకుంటామని ప్రకటించారు. దీనికి తోడు స్థానిక అధికారులు రాష్ట్ర కార్యాలయానికి పంపించిన డేటాకు వేలం నోటిఫికేషన్‌లో ఇచ్చిన దానికి పొంతన లేకపోవడంతో ఏం చేస్తున్నారు? గుడులు, బడులు, చర్చిలు, క్రీడా ప్రాంగణాల స్థలాలను అమ్మేస్తారా? అంటూ ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.

అంతే కాకుండా బీఆర్‌ఎస్ శ్రేణులతో కలిసి వేలం పాటను అడ్డుకోవాలని చూస్తుండటంతో హౌసింగ్ బోర్డు అధికారులు వేలం వేయాలా? లేదా అనే అయోమయంలో ఉన్నట్లు తెలుస్తోంది. స్థానికులకు చెందాల్సిన స్థలాలను మీ ఇష్టం వచ్చినట్లు గజం రూ.1.25 లక్షలు అంటారా? ఎలా అమ్ముతారో చూస్తా అంటూ బహిరంగంగానే ఎమ్మెల్యే సవాల్ విసరడంతో ఈ విషయం ఉన్నతాధికారులకు చేరినట్లు తెలిసింది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కూడా ఆలోచించకపోతే బీఆర్‌ఎస్ పార్టీ తరఫున ప్రజల పక్షాన పోరాడటానికి మేం సిద్ధం అని చెప్పడంతో ఏం జరుగుతుందా అని అన్నీ రాజకీయ పార్టీల నాయకులు, స్థానిక ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

సేవ్ రమ్యాగ్రౌండ్

కాలనీ అవిర్భవించిన సమయంలో పాఠశాల కోసం అని లే అవుట్‌లో విడిచిపెట్టిన రమ్యాగ్రౌండ్‌లో ఇటీవల హౌసింగ్‌బోర్డు అధికారులు బోర్డులు పెట్టడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈనెల 24న వేలం జరిగే ఫంక్షన్ హాల్‌కు అందరం వెళ్లి స్థానిక అధికారులకు వినతిపత్రం ఇస్తామని హిందూ పరిరక్షణ సేవా సమితి అధ్యక్షులు కట్టా నరసింగరావు తెలిపారు. ప్రస్తుతానికి వేలంలో లేకున్నా.. ఎప్పుడైనా దీన్ని వేలం వేసే అవకాశం లేకపోలేదన్నారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు సూచనల మేరకు ప్రజలకు చెందాల్సిన స్థలాన్ని అమ్ముకుంటుంటే ఎలా? మన స్థలాలను మనమే రక్షించుకోవా లన్నారు. రమ్యాగ్రౌండ్ పరిసర ప్రాంతాల్లోని ప్రజలు అంతా స్వచ్ఛందంగా వచ్చి సేవ్ రమ్యాగ్రౌండ్ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

నిబంధనలు పాటించడం లేదు

తాజాగా వెస్ట్రన్, నార్త్ డివిజన్ల పరిధిలో వేలం పాటలో వేసే స్థలాల విషయంపై అధికారులకు క్లారిటీ ఉందా? జీఓ నంబర్-6ను మార్చే శక్తి ఈఈలకు ఉందా? ప్రజలు తిరగబడితే మీ పరిస్థితి ఏంటి? 15వ ఫేజ్‌లో రోడ్డు వెంట బిట్లు వేలంలో పెట్టారు. ఆ స్థలాల ముందు ఉన్న రోడ్డు 80 అడుగులా? 100 అడుగులా? అధికారులు పునఃపరిశీలించాలి. కాదని ముందుకు వెళ్తే న్యాయస్థానాల ముందు దోషులుగా నిల్చోవాల్సి ఉంటుంది.

\- యు.శివప్రసాద్, కోప్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు

అక్కడ విజయం ప్రజాప్రతినిధులదే!

తొమ్మిదో ఫేజ్‌లోని ట్రయాంగిల్ స్థలాన్ని వేలం వేస్తామని అధికారులు ప్రకటించడంతో స్థానికులు కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయాన్ని ఆయన వెంటనే ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు చెప్పి క్షేత్రస్థాయిలో పరిశీలించి ఈ స్థలం మీదే అనేలా ప్రకటించారు. అంతే వేగంగా అసోసియేషన్ సభ్యులు మంగళవారం కోర్టుకు వెళ్లి స్టే తేవడంతో ఆ స్థలాన్ని వేలం నుంచి తప్పించడం ఖాయమైపోయింది. ప్రజాప్రతినిధుల కృషి వల్లే తాము ఈ స్థలాన్ని సాధించుకున్నామని తొమ్మిదోఫేజ్ వాసులు చెబుతున్నారు.


మహిళా అధ్యక్షురాళ్లను సత్కరిస్తున్న తమ్మినేని ప్రవీణ్‌కుమార్ తదితరులు

కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షులకు సత్కారం

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఇటీవల పదవులు పొందిన మహిళా అధ్యక్షురాళ్లను ఘనంగా సత్కరించారు. మంగళవారం కేపీహెచ్‌బీ డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో నియోజకవర్గం బీ బ్లాక్ అధ్యక్షురాలు సంధ్యారాణి, బాలాజీనగర్ అధ్యక్షురాలు మారుతి, కేపీహెచ్‌బీ అధ్యక్షురాలు పొన్నం రజితలను సత్కరించి అభినందనలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో కరుణాకర్ నాయుడు, పొడుగు అప్పారావు, ఏఎంసీ డైరెక్టర్ ఫణికుమార్, నితీష్ గౌడ్, యమునా, కల్పన, లక్ష్మీ, అరవింద, రేణుక, పొన్నం సాయితేజ తదితరులు పాల్గొన్నారు. గ్రేటర్ హైదరాబాద్ కమిటీ మాజీ ప్రధానకార్యదర్శి కొప్పిశెట్టి దినేష్‌కుమార్‌ను మంగళవారం కూకట్‌పల్లి మహిళా అధ్యక్షురాలు సంధారాణి కలిశారు. ఈ సందర్భంగా ఆమెను సత్కరించి, అభినందనలు తెలిపారు.

మలేషియన్ టౌన్‌షిప్‌లో పర్యటించిన హైడ్రా బృందం

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీలోని మలేషియన్‌టౌన్‌షిప్‌లో మంగళవారం హైడ్రా అధికారుల బృందం పర్యటించింది. అక్రమ నిర్మాణాలు, పార్కులు, రోడ్ల గురించి గతేడి సెప్టెంబర్ 2న ప్రజా ఆలోచన వ్యవస్థాపక అధ్యక్షుడు ఉప్పల గోపాలరావు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. అప్పట్లోనే హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ త్వరలోనే విజిట్ చేస్తామని రిప్లై కూడా ఇచ్చారని చెప్పారు. తాజాగా హైడ్రా కమిషన్ ఆదేశాల మేరకు ఉప్పల గోపాలరావును కలిసి లే అవుట్ కాపీని తీసుకున్నారు. వాట్సాప్ ద్వారా చేసిన ఫిర్యాదులను పరిగణలోకి తీసుకున్న అధికారులు క్షేత్రస్థాయిలో టౌన్‌షిప్‌లో పర్యటించి వివరాలు తీసుకున్నారు. కాగా టౌన్‌ప్లానింగ్ ఏసీపీ, టీపీఎస్ ఎవ్వరూ వెళ్లకుండా ఓ అవుట్ సోర్సింగ్ ఉద్యోగిని పంపించి చేతులు దులుపుకున్నారన్న విమర్శలు వస్తున్నాయి.



గచ్చిబౌలిలోని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ మైదానంలో నిర్వహించిన 7వ వార్షిక స్పోర్ట్స్ మీట్, గేమ్స్ అండ్ డ్యూటీ మీట్-2025 కార్యక్రమంలో పాల్గొని పావురాన్ని గాల్లోకి ఎగరవేస్తున్న సీపీ అవినాష్ మహంతి, జాయింట్ సీపీ డి.జోయెల్ డేవిస్ తదితరులు

శారీరక శ్రమతోనే ఆరోగ్యవంతమైన జీవితం

- సైబరాబాద్ స్పోర్ట్స్ మీట్‌లో సీపీ అవినాష్ మహంతి

హైదరాబాద్ సిటీ, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్యవంతమైన జీవితానికి నిరంతరం శారీరకశ్రమ ఎంతో అవసరమని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి అన్నారు. మంగళవారం గచ్చిబౌలిలోని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ మైదానంలో నిర్వహించిన 7వ వార్షిక స్పోర్ట్స్ మీట్, గేమ్స్ అండ్ డ్యూటీ మీట్-2025 కార్యక్రమాన్ని జాయింట్ సీపీ డి.జోయెల్ డేవిస్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం సీపీ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది అందరూ క్రీడా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటే ఆరోగ్యకరమైన శరీరంతో పాటు మనసూ ఉత్సాహంగా ఉంటుందన్నారు. ప్రతిరోజూ నడక, పరుగు, ఫుట్‌బాల్ ఆడటం, టెన్నిస్, బ్యాడ్మింటన్, క్రికెట్, స్విమ్మింగ్ వంటివి రోజువారి జీవితంలో శారీరక శ్రమను కలిగిస్తాయన్నారు. ప్రతి ఒక్క రూ శారీరక శ్రమను తమ దినచర్యలో భాగంగా చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రతి ఉద్యోగి ఒక క్రీడా కార్యక్రమంలోనైనా పాల్గొని స్పోర్ట్స్ మీట్‌ను విజయవంతం చేయాలని సీనియర్ అధికారులను కోరారు. ఈ ఏడాది సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యం కోసం వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇలాంటి శిబిరాల్లో వివిధ రకాల ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకోవచ్చని, ముఖ్యంగా ఎంతో ప్రమాదకరమైన క్యాన్సర్ స్క్రీనింగ్‌తో పాటు ఇతర కీలకమైన ఆరోగ్య పరీక్షలు ఈ శిబిరాల్లో చేస్తారన్నారు. ఇలాంటి వైద్య శిబిరాల ద్వారా జీవనశైలి సంబంధిత వ్యాధులతో పాటు ఇతర రోగాల నుంచి పోలీసు సిబ్బందిని, వారి కుటుంబ సభ్యులను రక్షించవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా హెల్త్ చెకప్‌లు చేసుకునేందుకు ప్రాధాన్యతనివ్వాలని కమిషనర్ అవినాష్ మహంతి కోరారు. స్పోర్ట్స్ మీట్‌లో భాగంగా నిర్వహించిన క్రీడల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను అందజేశారు.

ఆర్చర్ చికితకు రూ.10 లక్షల ప్రోత్సాహకం


చికితకు చెక్ ఇస్తున్న జగన్‌మోహన్ రావు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ఆర్చరీ వరల్డ్ కప్, ఆసియాకప్‌కు ఎంపికైన పెద్దపల్లి యువ ఆర్చర్ టి.చికితకు అక్షర విద్యాసంస్థల ఛైర్మన్ జగన్‌మోహన్ రావు స్పోర్ట్స్ స్కాలర్‌షిప్‌ను ప్రకటించారు. మంగళవారం మాదాపూర్‌లోని ఆయన కార్యాలయంలో జగన్‌ను చికిత మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా చికితను జగన్ అభినందించారు. సాధారణ రైతు కుటుంబం నుంచి అంతర్జాతీయ స్థాయి ఆర్చర్‌గా ఎదిగిన చికితకు సరైన ప్రోత్సాహం లేక ఇబ్బంది పడుతుందని తెలుసుకుని, ఆమెకు అన్ని విధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అక్షర విద్యా సంస్థల నుంచి చికితకు రూ.10 లక్షల స్పోర్ట్స్ స్కాలర్‌షిప్ ఇస్తామని తెలిపారు. తొలి విడతగా రూ.50 వేల చెక్‌ను అందించగా, ఫిబ్రవరి నుంచి శిక్షణ నిమిత్తం ప్రతి నెలా రూ.15 వేలు ఉపకార వేతనం ఐదేళ్ల పాటు ఇస్తామని చెప్పారు.

జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు

ప్రభుత్వ కాలేజీ విద్యార్థిని ఎంపిక


విద్యార్థిని శారదను సత్కరిస్తున్న ప్రిన్సిపాల్ వెంకటయ్య

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు కూకట్‌పల్లి ప్రభుత్వ కాలేజీకి చెందిన విద్యార్థిని శారద ఎంపికయ్యారు. ఈనెల 11, 12, 13 తేదీల్లో భవాన్స్ కాలేజ్‌లో జరిగిన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చడంతో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనది. ఈ నెల 27 నుంచి అహ్మదాబాద్‌లో జరగనున్న జాతీయస్థాయి క్రికెట్ పోటీలలో శారద పాల్గొనున్నది. మంగళవారం కళాశాలలో ప్రిన్సిపాల్ వెంకటయ్య, అధ్యాపకులు విద్యార్థినిని సత్కరించి అభినందించారు. చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తున్న శారదకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యే కృష్ణారావును కలిసిన ప్రజావెల్ఫేర్ సొసైటీ

- సొసైటీ సభ్యులను ఆదర్శంగా తీసుకోవాలి: ఎమ్మెల్యే


ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో ప్రజావెల్ఫేర్ సొసైటీ సభ్యులు

కూకట్‌పల్లి, జవవరి 21 (ఆంధ్రజ్యోతి): పేదలకు స్వచ్ఛందంగా సేవచేస్తున్న ప్రజావెల్ఫేర్ సొసైటీ సేవలు అభినందనీయమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బస్తీలలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి పేద ప్రజలకు కంటి పరీక్షలతోపాటు ఇతర పరీక్షలు నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. మంగళవారం మూసాపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రజావెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే కృష్ణారావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిరు ఉద్యోగులైన సొసైటీ సభ్యులను అందరూ ఆదర్శంగా తీసుకోవాలనీ సూచించారు. సేవా చేయలన్న సదుద్దేశంతో ముందుకు వచ్చిన స్వచ్ఛంద సంస్థ సభ్యులను అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అంబటీ శ్రీనివాస్ ప్రజావెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు వినోద్, కార్యదర్శి రమేశ్, అర్జున్, సంజయ్, అంబ్రోస్ బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు తుకారం, నర్సింహ, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

- పార్టీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులతో ఎమ్మెల్యే సమావేశం


పార్టీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

హైదర్‌నగర్, జనవరి 21(ఆంధ్రజ్యోతి): ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించేలా కార్పొరేటర్లు, నాయకులు కృషి చేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం కూకట్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో పార్టీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పాలనలో నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశామని, ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించామన్నారు. బీఆర్‌ఎస్ పార్టీకి కార్యకర్తలే అండగా నిలుస్తున్నారని వారిని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. కార్యకర్తలకు ఏ సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా, కార్పొరేటర్లు నరసింహయాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, సతీష్‌గౌడ్, జూపల్లి సత్యనారాయణ, సబియా గౌసుద్దీన్, శిరీష, మందడి శ్రీనివాసరావు, మహేశ్వరి, మాజీ కార్పొరేటర్లు శ్రావణ్‌కుమార్, బాబురావు, మాధవరం రంగారావు, డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్, భిక్షపతి, శాకయ్య, సురేష్ యాదవ్, అలయ్య, అంబటి శ్రీనివాస్, సీనియర్ నాయకుడు సాయిబాబు చౌదరి, శ్యామల రాజు, రాములు, నరసింగరావు, ప్రభాకర్, హరనాథ్, నరేంద్రగౌడ్, జంగయ్య, సుధాకర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, విష్ణు, సత్యం, సతీష్‌రావు, రాజేష్‌రాయ్, తిరుపతి, నరేష్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

అలాగే ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నూతన క్యాంపు కార్యాలయంలో మంగళవారం వాటర్‌వర్క్స్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రారంభించిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, నూతన పనులకు సంబంధించి ఇటీవలే ఎండీని కలిసి వివరించడం జరిగిందన్నారు. దీనికి సంబంధించి ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. పైపులైను పనులకు సంబంధించి జీహెచ్‌ఎంసీ అధికారులను సమన్వయం చేసుకుంటూ పనులు పూర్తిచేయాలన్నారు. కార్యక్రమంలో జీఎం ప్రభాకర్, మెగా ఇంజనీరింగ్ నుంచి అజయ్, అధికారులు పాల్గొన్నారు.



సదస్సును ప్రారంభిస్తున్న జేఎన్‌టీయూ ఇన్‌చార్జి వీసీ బాలకిష్టారెడ్డి

ఫార్మా రంగానికి ఉజ్వల భవిష్యత్తు

- జేఎన్‌టీయూ ఇన్‌చార్జి వీసీ బాలకిష్టారెడ్డి

హైదరాబాద్ సిటీ, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): ఫార్మాస్యూటికల్ రంగానికి ఉజ్వల భవిష్యత్తును అందించడంలో యంగ్ ప్రొఫెషనల్స్ కీలకపాత్ర పోషిస్తున్నారని, త్వరలోనే ఇండియన్ ఫార్మా మార్కెట్ 130 బిలియన్ డాలర్లకు చేరువ కానుందని జేఎన్‌టీయూ ఇన్‌చార్జి వైస్‌చాన్స్‌లర్ డాక్టర్ బాలకిష్టారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. 'ఇన్నోవేషన్స్ ఇన్ ఫార్మా- హౌ యంగ్‌లీడర్స్ కెన్ డ్రైవ్ చేంజ్' అంశంపై జేఎన్‌టీయూ ఆడిటోరియంలో మంగళవారం ఏర్పాటు చేసిన జాతీయ సదస్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆవిష్కరణ, నాయకత్వం, సహకారం వంటి అంశాలలో నిపుణులతో మార్గదర్శకత్వం పొందడానికి ఈ సదస్సు వేదికగా నిలిచిందన్నారు. వినూత్న ఆలోచనలు, నాయకత్వ లక్షణాలు కలిగిన యువత భవిష్యత్తులో సరికొత్త అవకాశాలను కనుగొనాలని పిలుపునిచ్చారు. జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో అవగాహన ఒప్పందా(ఎంఓయూ)లను కుదుర్చుకోవడం ద్వారా విద్యార్థులకు ఆయా పరిశ్రమలలో తమ ప్రతిభను ప్రదర్శించే అవకాశాలు లభిస్తాయన్నారు. ప్రపంచానికి అవసరమైన సరికొత్త ఆవిష్కరణలు అందించడంలో పరిశ్రమలతో కలిసి విద్యాసంస్థలు కీలక పాత్ర పోషించాలన్నారు. కార్యక్రమంలో వర్సిటీ రెక్టార్ విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, ఫార్మాస్యూటికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మాజీ అధ్యక్షుడు సురేష్, అమెరికాకు చెందిన ఆల్బనీ ఫార్మసీ కళాశాల ఛైర్మన్ టోయిన్ టోఫాడీ, క్రొయేషియాలోని ఫార్మసీ కౌన్సిల్ అధ్యక్షుడు మేస్ట్రోనిక్ అరిజానా తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ, బాలాజీనగర్ డివిజన్ల పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఏఈలు విజయ ప్రకాష్, భీమాలింగప్ప మంగళవారం వేర్వేరు ప్రకటనలలో తెలిపారు. బుధవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-1, రాందేవ్‌రావు హాస్పిటల్, అంకూర్ హాస్పిటల్, ఆంజనేయనగర్, జనతానగర్, అర్జున్‌బస్తీ, అంబేద్కర్‌నగర్, మహేంద్రబాగ్ అపార్ట్‌మెంట్, 10.30 గంటల నుంచి భువన విజయం గ్రౌండ్, చర్చ్, ఎంఐజీ 701 నుంచి 850 వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈడబ్ల్యూఎస్, ఎంఐజీ 600 నుంచి 935 వరకు, టెంపుల్ బస్టాప్ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని వారు తెలిపారు.

అల్లాపూర్ డివిజన్ పరిధిలో...

అల్లాపూర్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ పరిధిలో చెట్ల కొమ్మల నరికివేత నిమిత్తం విద్యు సరాఫరా నిలిపివేస్తున్నట్టు ఏఈ రాకేష్‌గౌడ్ తెలిపారు. పద్మావతినగర్ ఫీడర్ (బోరబండ ఎస్ఎస్) పరిధిలోని జేకే పాయింట్ హోటల్, రాణాప్రతాప్ నగర్, ఆర్కె సొసైటీ, థామస్ స్కూల్ పరిసరాలు, శివ బస్తీ, కొత్తూరు సీతయ్య నగర్, దర్గా ప్రాంతాల్లో ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ ఉండదని ఏఈ తెలిపారు.


సబీహ బేగంకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు

అల్లాపూర్ డివిజన్ అభివృద్ధికి సబీహ బేగం నిరంతర కృషి

కార్పొరేటర్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మాధవరం

అల్లాపూర్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ అభివృద్ధికి కార్పొరేటర్ సబీహా బేగం నిరంతరం కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం సబీహ బేగం జన్మదినం సందర పుష్ప గుచ్ఛం అందజేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట వీరారెడ్డి, అయిలయ్య, పిల్లి తిరుపతి, బాబా జాహెద్ షరీఫ్, నాగుల సత్యం, టీఆర్ఎస్ రాజు, రాము, రవీందర్‌రెడ్డి ఉన్నారు.

సీపీఎం మహాసభలను విజయవంతం చేయాలి

బాలానగర్, జనవరి 21(ఆంధ్రజ్యోతి): సీపీఎం తెలంగాణా రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు నాయకులు పిలుపు నిచ్చారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్, మండల కార్యదర్శి శంకర్ ఆధ్వర్యంలో బాలానగర్ శ్రీశ్రీనగర్‌లోని పార్టీ కార్యాలయంలో మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జనవరి 25 నుంచి 28 వరకు సంగారెడ్డిలో జరిగే సీపీఎం తెలంగాణ రాష్ట్ర 4వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులను కోరారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు బి. శ్రీను, పి. ధర్మారావు, ఎలీషా, నరసింహ, రాములు, ప్రభుదాస్ పాల్గొన్నారు.

కాతురాయి కవితకు ఎమ్మెల్యే పరామర్శ


విజయ్‌భాస్కర్ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

బాలానగర్, జనవరి 21(ఆంధ్రజ్యోతి): బాలానగర్ డివిజన్ బీఆర్‌ఎస్ మహిళా అధ్యక్షురాలు కాతురాయి కవిత భర్త కాతురాయి విజయ్‌భాస్కర్ మంగళవారం ఉదయం మృతి చెందాడు.

ఈ వార్త తెలుసుకున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డితో కలిసి కవిత నివాసానికి వెళ్లి విజయ్‌భాస్కర్‌కు నివాళులర్పించారు. కవిత, ఆమె ఇద్దరు కుమార్తెలను ఓదార్చి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బాలానగర్ డివిజన్ బీఆర్‌ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

మహారాష్ట్రలో నగరవాసి నిర్బంధం

- కేపీహెచ్‌బీ పోలీసుల చొరవతో విముక్తి


స్థానిక పోలీసుతో బాలకృష్ణారెడ్డి (మెడకు రెడ్ టవల్ ఉన్న వ్యక్తి)

హైదర్‌నగర్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): స్నేహితుడిని కలిసేందుకు మహారాష్ట్ర వెళ్లిన నగర వాసిని స్థానికులు నిర్బంధించారు. కేపీహెచ్‌బీ పోలీసులు మహారాష్ట్ర పోలీసులతో మాట్లాడి అతడికి విముక్తి కల్పించారు. ఆల్విన్ కాలనీ డివిజన్ శంషీగూడకు చెందిన బాలకృష్ణారెడ్డి(55) స్నేహితుడిని కలిసేందుకు శనివారం మహారాష్ట్ర వెళ్లాడు. మంగళవారం ఉదయం మహారాష్ట్ర నుంచి బాలకృష్ణారెడ్డి కుమారుడు లిఖిత్‌రెడ్డికి ఓ వ్యక్తికి ఫోన్ చేశాడు. ఫారెస్టు డిపార్ట్‌మెంట్ నుంచి మాట్లాడుతున్నానని, మీ తండ్రిని విడిచిపెట్టాలంటే రూ.50 వేలు పంపాలని డిమాండ్ చేశారు. అనుమానం వచ్చి లిఖిత్‌రెడ్డి కేపీహెచ్‌బీ పోలీసులను ఆశ్రయించాడు. ఫోన్ నంబర్ ఆధారంగా మహారాష్ట్రలోని జెలీగాన్‌జిల్లా, ముతాయినగర్ పోలీసుస్టేషన్‌కు సమాచారం అందించారు. ఫోన్ లోకేషన్ ఆధారంగా మహారాష్ట్ర పోలీసులు బాలకృష్ణారెడ్డిని నిర్బంధం నుంచి విడిపించి కేపీహెచ్‌బీ పోలీసులకు సమాచారం అందించారు. ఆయనను హైదరాబాద్ తీసుకొస్తున్నామని తెలిపారు.

రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించాలి



జీహెచ్‌ఎంసీ చీఫ్ ఇంజనీర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సునీతాప్రభాకర్‌రెడ్డి

చందానగర్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): చందానగర్ డివిజన్ జాతీయ రహదారి నుంచి అమీన్‌పూర్ వరకు రోడ్డు విస్తరణ పనులను వెంటనే పునర్ ప్రారంభించాలని చందానగర్ డివిజన్‌కు చెందిన సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ సునీతాప్రభాకర్‌రెడ్డి మంగళవారం జీహెచ్‌ఎంసీ చీఫ్ ఇంజనీర్ భాస్కర్‌రెడ్డి వినతి పత్రంను అందజేశారు. నాలుగు సంవత్సరాల క్రితం ప్రారంభమై పనులు జరిగి నిలిచిపోయాయి. మిగిలిన పనులను త్వరగా ప్రారంభించాలని వినతిలో పేర్కొన్నాట్లు సునీతాప్రభాకర్‌రెడ్డి తెలిపారు.



కార్యక్రమంలో కార్పొరేటర్ పూజితాజగదీశ్వర్‌గౌడ్

అర్హులు ఎవరూ ఆందోళన చెందవద్దు

మియాపూర్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): హఫీజ్‌పేట వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ సభ కార్యక్రమంలో నాయకులతో కార్పొరేటర్ పూజితజగదీశ్వర్‌గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంగళవారం నుంచి నాలుగు రోజుల పాటు జరిగే వార్డు సభల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్‌కార్డు, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా తదితర పథకాలు అందేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు బాలింగ్ యాదగిరిగౌడ్, కనకమామిడి నరేందర్‌గౌడ్, సత్తార్, సయ్యద్ తహెర్ హుస్సెన్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ సమస్యలపై జడ్సీకి వినతి



జడ్సీ ఉపేందర్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న రవికుమార్‌యాదవ్

గచ్చిబౌలి, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని రోడ్లు, డ్రైనేజీ, ట్రాఫిక్ సమస్యలు, మౌలిక సదుపాయాల కల్పనపై తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డిని మంగళవారం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్ కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో దాదాపు అన్ని డివిజన్లలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ పాడైపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ట్రాఫిక్ సమస్య తీర్చడానికి రోడ్ల విస్తర్ణ చేపట్టాలని కోరారు. దీనికి జడ్సీ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని తెలిపారని ఆయన పేర్కొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అతిథులు

సేవ చేసేవారికి సమాజంలో మంచి గుర్తింపు

చందానగర్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): అంకిత భావంతో సేవ చేసేవారికి సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని హిందీ మిలాప్ పత్రిక మేనేజింగ్ డైరెక్టర్ విప్మావీర్ అన్నారు. చందానగర్ గంగారంలోని సుమన్ మహిళా దక్షత సమితి విద్యాసంస్థలు, బన్సీలాల్ మాలని నర్సింగ్ కళాశాల 8వ బ్యాచ్ విద్యార్థుల దీప ప్రజ్వలన కార్యక్రమం సోమవారం రాత్రి మహిళా దక్షత సమితి చైర్మన్ సరోజ్ బజాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విప్మావీర్ హాజరై విద్యార్థులు, సిబ్బందితో కలిసి దీప ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో నైతిక విలువలను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. సుమన్ మహిళ దక్షత సమితి గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు విద్యనందించి వారి జీవితాల్లో వెలుగులు నింపడం గొప్ప విషయమని సరోజ్ బజాజ్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీకళ, సుభాష్‌గోయంకా, సుశీల పాటిల్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రవీణ్‌ను సన్మానిస్తున్న జగదీశ్వర్‌గౌడ్

బాక్సింగ్ క్రీడాకారుడు ప్రవీణ్‌కు సహకారం అందిస్తాం

● కాంగ్రెస్ నేత జగదీశ్వర్‌గౌడ్

హైదర్‌నగర్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): ఢిల్లీలో జరగబోయే కిక్ బాక్సింగ్ 57కిలోల విభాగంలో అంతర్జాతీయ పోటీలకు ఎంపికైన ప్రవీణ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శశిధర్‌తో కలిసి పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌ను జగదీశ్వర్‌గౌడ్ సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రవీణ్‌కి ఈ టోర్నమెంట్‌కు అవసరమైన సహాయం తాను చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ద్వారా కూడా సహాయం అందేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో బొర్ర నాగేశ్వర్‌రావు, మజర్, నాగన్న, మల్లయ్య, శివచారి తదితరులు పాల్గొన్నారు.

కవితపై దుష్ప్రచారం చేసేవారిని శిక్షించాలి

● మహిళా కమిషన్‌కు జాగృతి నేతల ఫిర్యాదు

హైదరాబాద్ సిటీ, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై సోషల్ మీడియాలో రెండు రోజులుగా దుష్ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని జాగృతి రాష్ట్ర నాయకులు మంగళవారం మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరేళ్ల శారదకు ఫిర్యాదు చేశారు. భారత జాగృతి రాష్ట్ర నాయకురాలు దికొండ కవిత మేరు ఆధ్వర్యంలో పలువురు ప్రతినిధుల బృందం మహిళా కమిషన్ కార్యాలయంలో శారదను కలిశారు. ఎమ్మెల్సీ కవిత ఫొటోను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో ట్రోలింగ్ చేస్తున్నారని, ఆమె గౌరవ ప్రతిష్ఠలకు భంగం కలిగేలా ఉన్నాయన్నారు. తప్పుడు పోస్టింగ్‌లు పెట్టిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. మహిళలపై సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న అకృత్యాలను అడ్డుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. తమ ఫిర్యాదును పరిశీలించి చర్యలు తీసుకుంటామని చైర్‌పర్సన్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో కట్ట అనూష, మురారి స్మిత, కోటేష్ గౌడ్, విజయ, శైలజ తదితరులు పాల్గొన్నారు

రేషన్‌కార్డు ఆశావహులకు నిరాశ

- శేరిలింగంపల్లి పరిధిలో నిలిచిపోయిన లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ
- తాత్కాలికంగా బస్తీ సభలు వాయిదా
- ఫిబ్రవరిలో నిర్వహించాలని అధికారుల నిర్ణయం

గచ్చిబౌలి, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో రేషన్‌కార్డుల కోసం అధికారులు నిర్వహించే సభలు, సమావేశాలను అధికారులు వాయిదా వేశారు. మంగళవారం నుంచి జరగాల్సిన వార్డు సభలు తాత్కాలికంగా వాయిదా వేయాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆదేశించినట్లు తెలిసింది. మంగళవారం నిర్వహించిన సభలను సైతం రద్దు చేసి తిరిగి నిర్వహించనున్నారు. రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారి సంఖ్య ఎక్కువగా ఉండటం, సర్వే అనంతరం లబ్ధిదారులు తక్కువగా ఉండటం పట్ల ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు.

సగం మందికే జాబితాలో చోటు..

శేరిలింగంపల్లి సర్కిల్‌లో దాదాపు 3వేల మంది వరకు దరఖాస్తు చేసుకుంటే వాటిలో 1520 మందినే అర్హులుగా గుర్తించారు. ఈ జాబితాలోనూ రీ సర్వేచేసి తుది జాబితాను ప్రకటించాల్సి ఉంది. అయితే శేరిలింగంపల్లి సర్కిల్‌లో సమావేశం నిర్వహించలేదు. బుధవారం నుంచి 8 రోజుల పాటు కొండాపూర్, గచ్చిబౌలి, నానక్‌రాంగూడలోని వార్డు కార్యాలయంలో గ్రామసభలు నిర్వహించి రేషన్ కార్డుల జాబితాను రూపొందించాల్సి ఉంది. కానీ ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తికాకపోవడం రేషన్‌కార్డుల జాబితాకు ఆటంకంగా మారింది. ముందు ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పూర్తిచేయాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్ అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. దీంతో చేసేది లేక రేషన్‌కార్డుల వార్డు సభలను తాత్కాలికంగా వాయిదా వేశారు. తిరిగి ఫిబ్రవరి చివరి వారంలో నిర్వహించవచ్చని ఉపకమిషనర్ ముకుందరెడ్డి తెలిపారు.



శేరిలింగంపల్లి వెస్ట్‌జోన్ కార్యాలయం

పెండింగ్‌లో 50 వేలకు పైగా ఇళ్ల దరఖాస్తులు

ఇందిరమ్మ ఇళ్ల కోసం వెస్ట్‌జోన్ పరిధిలోని శేరిలింగంపల్లి, చందానగర్, పటాన్‌చెరు, రామచంద్రాపురం, యూసుఫ్‌గూడ సర్కిళ్ల పరిధిలో 1,10,802 మంది ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఇప్పటి వరకు 60,084 దరఖాస్తులను మాత్రమే సర్వే చేశారు. 50 వేలకు పైగా దరఖాస్తులను సర్వే చేయాల్సి ఉంది. ఈ సర్వే పూర్తయితే తప్ప రేషన్‌కార్డుల ప్రక్రియ ప్రారంభం అయ్యే అవకాశం లేదు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాంధీ, పాల్గొన్న ప్రజలు

చందానగర్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాల అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. చందానగర్ డివిజన్ వార్డు కార్యాలయంలో మంగళవారం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలను తీసుకొచ్చిందన్నారు. రైతులకు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, ఇంటి నిర్మాణానికి రూ.5లక్షల సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 26 నుంచి డబుల్ బెడ్‌రూం ఇళ్ల సర్వే ప్రారంభమవుతుందన్నారు. అవగాహన లేకపోవడంతో రేషన్ కార్డుల కోసం చాలామంది దరఖాస్తు చేసుకోలేదని, ఈ నెల 24 వరకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మంజుల, వార్డు నోడల్ అధికారి గిరి, నాయకులు రాఘునాథ్‌రెడ్డి, హైమద్ ఖాన్, హరికిషన్, పాల్గొన్నారు.



ఎల్లమ్మచెరువులో ఎంటమాలజీ సిబ్బందితో కలిసి ఎంఎల్ఓ ఆయిల్‌బాల్స్ వేస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

దోమల నివారణకు ఎంఎల్ఓ ఆయిల్‌బాల్స్

హైదర్‌నగర్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మచెరువు పరిసర కాలనీల వాసులు దోమల బెడదతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ దృష్టికి తీసుకువెళ్లారు. దీనికి స్పందించిన ఆయన మంగళవారం ఎంటమాలజీ సిబ్బందితో కలిసి దోమల నివారణకు చెరువులో ఎంఎల్ఓ ఆయిల్‌బాల్స్‌ను చెరువులో వేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దోమల నివారణకు చెరువులో ఆయిల్‌బాల్స్ వేశామని, దీని వల్ల లార్వ దశలోనే దోమలు మృతి చెందుతాయని తెలిపారు. చెరువులో గుర్రపుడెక్క పెరగడంతోనే దోమల విజృంభన ఎక్కువైందని, గుర్రపుడెక్క తొలగింపు విషయం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి చెరువు శుభ్రం చేసేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, రాజిరెడ్డి, ఉమామహేశ్వరరావు, కృష్ణారావు, రాజేష్, పోశెట్టి గౌడ్, శ్రీనివాసరావు, ప్రసాదరావు, ఎంటమాలజీ సూపర్‌వైజర్ నరసింహులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ వయస్సు పెంపును ఉపసంహరించుకోవాలి

● ఎంపీ ఆర్ కృష్ణయ్య



సమావేశంలో అభివాదం చేస్తున్న ఆర్ కృష్ణయ్య నీల వెంకటేష్, వేముల వెంకటేష్ తదితరులు

బర్కత్‌పుర, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 63 లేదా 65 ఏళ్లకు పెంచాలనే రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను బేషరతుగా ఉపసంహరించుకోవాలని ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్ ఆధ్వర్యంలో బీసీ సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ.. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 61 ఏళ్లకు పెంచి తీరని అన్యాయం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల ఓట్లతో అధికారంలోకి వచ్చి పదవీ విరమణ వయస్సును పెంచాలనుకోవడం దుర్మార్గమని, ఇది నిరుద్యోగులను మోసం చేయడమేనని ఆరోపించారు. ఉద్యోగులు అందరూ ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారని ఆయన తెలిపారు. ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో ఉద్యోగుల వయోపరిమితిని పెంచి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడితే తిరుగుబాటు తప్పదని, దీనికి సీఎం రేవంత్‌రెడ్డి నైతిక బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. గ్రూపు 1 పోస్టులను 1600లకు పెంచాలని, గ్రూప్ 2 పోస్టులను 2వేలు, గ్రూప్ 3 పోస్టులను 3 వేలకు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో బీసీ సంఘాల నేతలు జిల్ల పల్లి అంజి, వేముల రామకృష్ణ, నందగోపాల్, నక్క జయంతిగౌడ్, మోది రాందేవ్, చెరుకుల సుగుణ తదితరులు పాల్గొన్నారు.

యూకేలో ఉద్యోగం పేరుతో రూ.3.7 లక్షలు కాజేశారు

హైదరాబాద్ సిటీ, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): యూకేలో మంచి ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించిన సైబర్ నేరగాళ్లు నగరానికి చెందిన ప్రైవేట్ ఉద్యోగిని బురిడీ కొట్టించి రూ.3.7 లక్షలు కొల్లగొట్టారు. మోసపోయినట్లు ఆలస్యంగా గుర్తించిన బాధితుడు సిటీ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వివరాల్లోకి వెళ్తే.. నగరానికి చెందిన 41 ఏళ్ల ప్రైవేట్ ఉద్యోగి విదేశాల్లో ఉద్యోగం కోసం ఆన్‌లైన్ జాబ్ పోర్టల్‌లో తన రెజ్యూమ్‌ను అప్‌లోడ్ చేశాడు. వారం క్రింత గుర్తుతెలియని వ్యక్తి నుంచి కాల్ వచ్చింది. తాను ఫైన్ డాట్ కామ్ నుంచి కాల్ చేస్తున్నట్లు పరిచయం చేసుకున్న వ్యక్తి విదేశాల్లో ఉద్యోగం కోసం రెజ్యూమ్ సెలెక్ట్ అయిందని చెప్పాడు. యూకేలో మంచి కంపెనీలో ఉద్యోగానికి ఎంపికయ్యాడని, విదేశాలకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నట్లయితే వెంటనే అప్లికేషన్ ప్రాసెసింగ్ ఫీజు, రిజిస్ట్రేషన్ ఫీజు, జాబ్ సెక్యూరిటీ డిపాజిట్ కింద కొంత డబ్బు చెల్లించాలని సూచించాడు. ఇదంతా నిజమేనని నమ్మిన బాధితుడు మూడు విడతల్లో రూ.3.7లక్షలు చెల్లించాడు. ఆ తర్వాత సైతం ఏదో ఒక ఫీజు కింద డబ్బు చెల్లించాలని చెప్పడం తప్ప.. ఎక్కడా ఉద్యోగం గురించి గానీ, యూకేకు వెళ్లే ప్రాసెస్ గురించి గానీ చెప్పకుండా దాటవేస్తున్నారు. దీనిపై బాధితుడు నిలదీయడంతో నేరగాళ్లు స్పందించడం మానేశారు. మోసపోయానని గుర్తించిన బాధితుడు సిటీ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకుని టెక్నికల్ ఎవిడెన్స్ ద్వారా కేసు దర్యాప్తు చేస్తున్నట్లు డీసీపీ ధార కవిత తెలిపారు.



సదస్సును ప్రారంభిస్తున్న జేఎన్‌టీయూ ఇన్‌చార్జి వీసీ బాలకిష్టారెడ్డి

ఫార్మా రంగానికి ఉజ్వల భవిష్యత్తు

● జేఎన్‌టీయూ ఇన్‌చార్జి వీసీ బాలకిష్టారెడ్డి

హైదరాబాద్ సిటీ, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): ఫార్మాస్యూటికల్ రంగానికి ఉజ్వల భవిష్యత్తును అందించడంలో యంగ్ ప్రొఫెషనల్స్ కీలకపాత్ర పోషిస్తున్నారని, త్వరలోనే ఇండియన్ ఫార్మా మార్కెట్ 130 బిలియన్ డాలర్లకు చేరువ కానుందని జేఎన్‌టీయూ ఇన్‌చార్జి వైస్‌చాన్స్‌లర్ డాక్టర్ బాలకిష్టారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. 'ఇన్నోవేషన్స్ ఇన్ ఫార్మా- హౌ యంగ్‌లీడర్స్ కెన్ డ్రైవ్ చేంజ్' అంశంపై జేఎన్‌టీయూ ఆడిటోరియంలో మంగళవారం ఏర్పాటు చేసిన జాతీయ సదస్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆవిష్కరణ, నాయకత్వం, సహకారం వంటి అంశాలలో నిపుణులతో మార్గదర్శకత్వం పొందడానికి ఈ సదస్సు వేదికగా నిలిచిందన్నారు. వినూత్న ఆలోచనలు, నాయకత్వ లక్షణాలు కలిగిన యువత భవిష్యత్తులో సరికొత్త అవకాశాలను కనుగొనాలని పిలుపునిచ్చారు. జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో అవగాహన ఒప్పందా(ఎంఓయూ)లను కుదుర్చుకోవడం ద్వారా విద్యార్థులకు ఆయా పరిశ్రమలలో తమ ప్రతిభను ప్రదర్శించే అవకాశాలు లభిస్తాయన్నారు. ప్రపంచానికి అవసరమైన సరికొత్త ఆవిష్కరణలు అందించడంలో పరిశ్రమలతో కలిసి విద్యాసంస్థలు కీలక పాత్ర పోషించాలన్నారు. కార్యక్రమంలో వర్సిటీ రెక్టార్ విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, ఫార్మాస్యూటికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మాజీ అధ్యక్షుడు సురేశ్, అమెరికాకు చెందిన అల్బనీ ఫార్మసీ కళాశాల చైర్మన్ టోయిన్ టోఫాడీ, క్రొయేషియాలోని ఫార్మసీ కౌన్సిల్ అధ్యక్షుడు మేస్ట్రోనిక్ అరిజానా తదితరులు పాల్గొన్నారు.

వార్డు సభలు ప్రారంభం

చందానగర్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): చందానగర్ సర్కిల్ 21 పరిధిలోని మాదాపూర్, హఫీజ్‌పేట్, మియాపూర్, చందానగర్ డివిజన్లలో వార్డు సభలు సోమవారం ఉదయం 10.30 ప్రారంభమైయ్యాయి. ఇటీవల కులగణన కార్యక్రమంలో వచ్చిన రెషన్‌కార్డుల దరఖాస్తులను ఆరు రోజులుగా జీహెచ్‌ఎంసీ సిబ్బంది ఇంటింటికి వెళ్లి సర్వే చేశారు. అర్హులైన వారి సమాచారాన్ని ఆయా వార్డు కార్యాలయల్లో నోటీస్ బోర్డులో ఉంచారు. మేము దరఖాస్తులు చేశాం. మాపేర్లు నోటీస్‌బోర్డులో రాలేదు. ఎందుకు రాలేవని పలువురు అధికారులను నిలదీశారు. మళ్లా దరఖాస్తు చేసుకోచ్చు, ఇంటింటికి వచ్చి పరిశీలిస్తామని పలు వార్డు సభల్లో అధికారులు సర్దిచెప్పడంతో ప్రజలు వెనుదిరిగారు. చందానగర్ సర్కిల్ పరిధిలోని నాలుగు డివిజన్లలో 2236 దరఖాస్తులు అందాయి.

● చందానగర్ డివిజన్‌లో 511 దరఖాస్తులు వచ్చాయి వాటిలో 122 మంజూరు అయ్యాయి. హఫీజ్‌పేట్ డివిజన్‌లో 395 దరఖాస్తులలు వచ్చాయి 107 మంజూరు అయ్యాయి. మియాపూర్ డివిజన్‌లో 571 దరఖాస్తులు వచ్చాయి. వాటిలో 193 మంజూరు అయ్యాయి. మాదాపూర్ డివిజన్‌లో 759 దరఖాస్తులు వచ్చాయి. వాటిలో 235 మంజూరు అయ్యాయి. నాలుగు డివిజన్‌లో మొత్తం 2236 దరఖాస్తుల్లో 657 మంజూరు అయయ్యాయి. 1579 దరఖాస్తులను తిరస్కరించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

రాయదుర్గం, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): రాయదుర్గం 11కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు రాయదుర్గం పీఎస్, మధురానగర్, బయోడైవర్సిటీ, ఖాజాగూడ, యూనియన్ బ్యాంక్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. అదేవిదంగా ఉర్దూ యూనివర్సిటీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉర్దూ యూనివర్సిటీ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు.

ఆర్చర్ చికితకు రూ.10 లక్షల ప్రోత్సాహకం



చికితకు చెక్ ఇస్తున్న జగన్‌మోహన్ రావు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ఆర్చరీ వరల్డ్‌కప్, ఆసియాకప్‌కు ఎంపికైన పెద్దపల్లి యువ ఆర్చర్ టి.చికితకు అక్షర విద్యాసంస్థల చైర్మన్ జగన్‌మోహన్ రావు స్పోర్ట్స్ స్కాలర్‌షిప్‌ను ప్రకటించారు. మంగళవారం మాదాపూర్‌లోని ఆయన కార్యాలయంలో జగన్‌ను చికిత మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా చికితను జగన్ అభినందించారు. సాధారణ రైతు కుటుంబం నుంచి అంతర్జాతీయ స్థాయి ఆర్చర్‌గా ఎదిగిన చికితకు సరైన ప్రోత్సాహం లేక ఇబ్బంది పడుతుందని తెలుసుకుని, ఆమెకు అన్ని విధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అక్షర విద్యా సంస్థల నుంచి చికితకు రూ.10 లక్షల స్పోర్ట్స్ స్కాలర్‌షిప్ ఇస్తామని తెలిపారు. తొలి విడతగా రూ.50 వేల చెక్‌ను అందించగా, ఫిబ్రవరి నుంచి శిక్షణ నిమిత్తం ప్రతి నెలా రూ.15 వేలు ఉపకార వేతనం ఐదేళ్ల పాటు ఇస్తామని చెప్పారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



చెక్కులు పంపిణీ చేసిన తర్వాత లబ్దిదారుల కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. వివేకానంద్‌నగర్‌లోని తన కార్యాలయంలో మంగళవారం సీఎం సహాయనిధి చెక్కులను కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్‌తో కలిసి ఆయన లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 33 మంది లబ్ధిదారులకు రూ.17,93,000 చెక్కులను అందించామని తెలిపారు. సీఎం సహాయనిధికి పేద ప్రజలకు గొప్పవరమన్నారు. అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొంది నిరుపేదలకు అండగా సీఎం సహాయనిధి ఆర్థిక భరోసా ఇస్తుందని పేర్కొన్నారు. గతంలో ఉన్న బిల్లులకు అనుగుణంగానే ప్రస్తుతం ఆర్థిక సాయం అందిస్తుందని దానిని మరింత పెంచేలా త్వరలోనే సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో స్థానికులు సాంబశివరావు, చంద్రిక, కాపూరి అనిల్, ఎల్లంనాయుడు, చిరుమూర్తి రాజు, సల్లావుద్దీన్, రాము, సాయి తదితరులు పాల్గొన్నారు.

అక్కడక్కడా గందరగోళం..



దుండిగల్‌లో జరిగిన 3వ వార్డు గ్రామసభలో ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకుంటున్న కమిషనర్ సత్యనారాయణ, మేడ్చల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డి

- ప్రారంభమైన గ్రామ, వార్డు సభలు
- మొత్తానికి ప్రశాంతం

దుండిగల్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రజాసంక్షేమం కోసం నిర్వహిస్తున్న గ్రామసభలు దుండిగల్ మున్సిపాలిటీలో 1 నుంచి 7 వార్డుల్లో మంగళవారం కొనసాగాయి. గ్రామసభల్లో మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ, మేడ్చల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు పాల్గొని ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా వంటి వాటిపై ప్రజలకు వివరించారు. అధికారులు ముందస్తుగానే ఈ పథకాలకు సంబంధించిన జాబితాలను ప్రజల ముందుంచారు. వాటి ప్రకారం అధికారులు లిస్టుల్లో ఉన్న పేర్లను గ్రామ వార్డు సభల్లో ప్రజల ముందు చదివి వినిపించారు. ఈ క్రమంలో అక్కడక్కడ ప్రజల నుంచి వ్యతిరేకత ఎదురైంది. అసలు లిస్టులు ఎలా తయారు చేశారు.

ఈ జాబితాలు ఏ ప్రాతిపదికన రూపొందించార నే ప్రశ్నలతో అధికారులను ఉక్కిరిబిక్కిరి చేశారు. ప్రజల ప్రశ్నలకు సరైన జవాబు చెప్పడంలో అధికారులు విఫలమై, నోరు విప్పలేని పరిస్థితి నెలకొంది. మరి కొన్ని వార్డుల్లో ఇదే పరిస్థితి నెలకొంది. ఈ సమయంలో పథకాల్లో పేర్లు లేని వారు దరఖాస్తులు ఇవ్వాలని అధికారులు సూచించారు. కానీ ఈ సమావేశాలకు కొందరు రాలేదని, వారి పరిస్థితి ఏమిటని ప్రజలు ప్రశ్నించారు. ప్రభుత్వం చెప్పేది ఒక్కటి, అధికారులు చేసేది మరొకటని ప్రజలు అసహనాన్ని వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రేషన్ కార్డులకు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లకు అర్హులై ఉండి, ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని వారు దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ సత్యనారాయణ సూచించారు. మంగళవారం జరిగిన గ్రామవార్డు సభల్లో నూతనంగా 906 దరఖాస్తులు అధికారులకు ప్రజలు సమర్పించారు. ఈ నెల 24 వరకు మిగిలిన వార్డుల్లో ఇదేవిధంగా సభలు కొనసాగుతాయని కమిషనర్ సూచించారు. ఈ గ్రామ వార్డు సభల్లో కౌన్సిలర్లు, మున్సిపల్ రెవెన్యూ అధికారులు, సిబ్బంది, టౌన్ ప్లానింగ్ అధికారులు ఉన్నారు.

నిజాంపేట్‌లో

నిజాంపేట్ కార్పొరేషన్‌లో మంగళవారం 33 డివిజన్లకుగాను 8 డివిజన్లలో అధికారులు సభలు నిర్వహించారు. కమిషనర్ సాబేరు అలీ పర్యవేక్షణలో దరఖాస్తు చేసుకున్న, చేసుకోని ప్రజలు కూడా హాజరయ్యారు. ఇక్కడ కూడా ఇప్పటి వరకు దరఖాస్తులు చేసుకున్న వారి జాబితాలను ప్రజల సమక్షంలోనే అధికారులు చదివి వినిపించారు. ఇక్కడ ఇప్పటి వరకు కార్పొరేషన్‌లో రేషన్ కార్డులకు 616 మాత్రమే దరఖాస్తులు వచ్చినట్లు, అన్ని పథకాలు కలిపి నూతనంగా 1086 దరఖాస్తులు వచ్చినట్లు కమిషనర్ తెలిపారు. అర్హులై ఉండి జాబితాలో పేరులేని వారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. డివిజన్ స్థాయి వార్డు సభల్లో మున్సిపల్ అధికారులు, కార్పొరేటర్లు, పలుశాఖల సిబ్బంది, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



నిజాంపేట్ కార్పొరేషన్‌లో జరిగిన డివిజన్ సభలో అధికారులు, ప్రజలు

రసాభాసగా కొంపల్లి వార్డుసభ

- నాయకుల మధ్య వాగ్వాదం
- ఆగ్రహం వ్యక్తం చేసిన చైర్మన్



చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, జెమ్మి దేవేందర్ మధ్య మాటల యుద్ధం

పేట్‌బషీరాబాద్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : కొంపల్లి మున్సిపాలిటీలో మంగళవారం జరిగిన వార్డు సభ రసాభాసగా మారింది. మున్సిపాలిటీలోని 1, 2, 4, 5, 6వ వార్డుల్లో వార్డుసభ ప్రశాంతంగా జరగగా, 3వ వార్డులో రసాభాసగా మారింది. కమిషనర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వార్డు సభ వేదికపై చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్, మున్సిపల్ మేనేజర్, రెవెన్యూ అధికారులతో పాటు కాంగ్రెస్ నాయకులు జెమ్మి దేవేందర్ ఆసీనులయ్యారు. 'ఈ వేదికపై కూర్చునే అధికారం నీకెక్కడిది' అంటూ దేవేందర్‌పైకి చైర్మన్ మైక్ విసిరాడు. కాసేపటికి దేవేందర్, శ్రీశైలం మధ్య కొంత వాగ్వాదం చోటు చేసుకుంది. శాంతించిన దేవేందర్ స్టేజీ నుంచి కిందికి దిగి కూర్చున్నాడు. రేషన్ కార్డులు ఎన్ని వచ్చాయని కమిషనర్‌ను అడుగుతుండగా మరో మారు చైర్మన్ కమిషనర్ మీరు మాట్లాడండి అని మైక్‌ను మళ్లీ విసిరాడు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చకుండా గ్రామసభలు ఎందుకు నిర్వహిస్తున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కనీసం అర్హులకు రేషన్ కార్డులు అందాయా? లేదా..? అని తెలుసుకునేందుకు వీల్లేకుండా అధికారులే పనులు చేస్తున్నారని ధ్వజమెత్తారు. రేషన్ కార్డుల కోసం మా వార్డులో 28 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారని అధికారులు చెబుతున్నారని ఆయన అన్నారు. అందులో కేవలం అయిదు కార్డులు రావడం ఏమిటని నిలదీశారు. అంతకుముందు మున్సిపల్‌లో ఎస్సీ కమ్యూనిటీ వద్ద వార్డు సభలను కమిషనర్ అధ్యక్షతన చైర్మన్ శ్రీశైలంయాదవ్ ప్రారంభించారు. ఈ వార్డుల్లో ఆ వార్డు కౌన్సిలర్లు శంకుతల, మంజుల, సువర్ణ, శ్రీవిద్య ప్రశాంత్‌గౌడ్, వసంతలు పాల్గొన్నారు. ఈ సభల్లో రేషన్‌కార్డు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు బరోసా, ఇందిరమ్మ ఆత్మీయ బరోసా దరఖాస్తు జాబితాను అధికారులు చదివి వినిపించారు. వార్డు సభల్లో పేర్లను చదువుతున్నామని, పేరు రానివారు మరలా రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చునని మున్సిపల్ కమిషనర్ శ్రీహరి తెలిపారు.



5వ వార్డులో దరఖాస్తులు తీసుకుంటున్న కౌన్సిలర్

హైడ్రా ఉక్కుపాదం మోపేనా?

- నేడు జరిగే సమావేశంలో నిర్ణయం ఏమిటో..
- భూ కబ్జాదారుల గుండెల్లో రైళ్లు



జగద్గిరిగుట్టలో పర్యటించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్(ఫైల్ ఫొటో)

జీడిమెట్ల, జనవరి 21(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ మండలం జగద్గిరిగుట్ట ప్రాంతంలో కబ్జాకు గురైన కోట్ల రూపాయాల ప్రభుత్వ, దేవాదాయ భూముల పరిరక్షణకు హైడ్రా ఏర్యలు తీసుకోబోతుందని స్థానికుల్లో చర్చాంశనీయంగా మారింది. మరోపక్క కబ్జాదారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. బుధవారం సాయంత్రం 4.30 గంటలకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ కార్యాయంలో ప్రత్యేకంగా జగద్గిరిగుట్ట ప్రభుత్వ, దేవాదాయ భూములపై సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. ఈ సమావేశానికి స్థానికంగా ఉన్న అన్ని పార్టీల నాయకులు, భూ కబ్జాలకు పాల్పడిన వారిని తమ పత్రాలతో వచ్చి వివరణ ఇవ్వాలని ఇప్పటికే కార్యాలయం నుంచి ఆదేశాలు వచ్చాయి. అదేవిధంగా రెవెన్యూ, జీహెచ్ఎంసీ, ఇరిగేషన్, దేవాదాయ శాఖల అధికారులకు కూడా ఈ సమావేశంలో పాల్గొనాలని ఉత్తర్వులు జారీ అయినట్టు తెలుస్తోంది. రెండురోజుల క్రితం భూదేవిహిల్స్ ప్రాంతానికి చెందిన ఓ నాయకుడు కమిషనర్‌ను కలిసి వివరణ ఇచ్చినట్టు తెలుస్తోంది. పరికిచెరువులో మట్టిని పూడ్చి ఎకరాల కొద్ది కబ్జా చేసినట్టు ఆరోపణలు ఉన్న నేపథ్యంలో భూదేవిహిల్స్ ప్రాంతంలో పర్యటించిన కమిషనర్ కఠిన చర్యలు తీసుకుంటామని స్థానికులకు హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో బుధవారం జరగనున్న సమావేశానికి భూదేవిహిల్స్ బినామీ నాయకులు పాల్గొంటారా లేదా అనేది ప్రశ్నార్థకం. రెండు పర్యాయాలు హైడ్రా కమిషనర్ పరికిచెరువులో అక్రమ కట్టడాలు నిలిపివేయాలని ఆదేశాలు జారీచేసిన ఇక్కడ మాత్రం నిర్మాణాలు సాగుతూనే ఉన్నాయి. దీనిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది ప్రశ్నార్థకం.

అదేవిధంగా జగదిరిగుట్ట శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం, గోవిందరాజులస్వామి ఆలయాల కోసం దేవాదాయ శాఖ కేటాయించిన భూములను కొందరు కబ్జాదారులు కులసంఘాల ముసుగులో దర్జాగా కబ్జాలుచేసి కాంపౌండ్ వాల్‌లు నిర్మించారు. ఓ మహిళా నాయకురాలు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదికోట్ల విలువ చేసే రెండు ఎకరాల స్థలాన్ని కబ్జాచేసి కాంపౌండ్ వాల్ నిర్మించింది. అదేవిధంగా మరో కుల సంఘం నాయకులు కూడా ఎకరా స్థలం వరకు కబ్జాచేశారు. మరో కుల సంఘం ఏకంగా హైటెన్షన్ వైర్ల కిందనే నిర్మాణాలు చేపట్టారు. మరికొందరు అనాథ ఆశ్రమాల పేరుతో స్థలాలు కబ్జా చేసి గదులు నిర్మించి విక్రయిస్తున్నారు.

రాజీవ్‌గృహకల్పలో ఓ బీఆర్ఎస్ నాయకుడు మార్కెట్ నిర్మాణం కోసం కేటాయించిన స్థలాన్ని కబ్జా చేశాడు. రాజీవ్‌గృహకల్పలో ఎక్స్‌టెన్షన్ ముసుగులో దర్జాగా కబ్జాలు చేస్తున్నారు. పార్కు స్థలాల్లో నిర్మాణాలు సాగిస్తున్నారు. ఇంత జరుగుతున్నా ఏ ఒక్క అధికారి కూడా పట్టించుకోకపోవడం విచారకరం. బుధవారం జరిగే సమావేశం తర్వాత హైడ్రా అధికారులు దేవాదాయ, ప్రభుత్వ భూము ల్లో వెలసిన కాంపౌండ్‌వాల్‌లు, అక్రమ నిర్మాణాలను తొలగిస్తారని స్థానికులు ఎదురు చూస్తున్నారు. భూకబ్జాలు సాగుతున్నా పట్టించుకోని రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



లబ్ధిదారులకు సీఎం ఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న శ్రీశైలంగౌడ్

అర్హులు సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

షాపూర్‌నగర్, జనవరి 21(ఆంధ్రజ్యోతి): లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ షాపూర్‌నగర్‌లోని తన నివాసంలో అందజేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన లబ్దిదారులు ఇటీవల అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చేరిన మహంకాళి కృష్ణకు రూ.57,500, తడకల మంజులకు రూ.60,000, కళ్ళెం రవీందర్‌కు రూ. 30,000 చొప్పున అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కృష్ణయాదవ్, నగేష్, మధుసూదన్, వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



పిచ్చి మొక్కలను తొలగించిన అధికారులు

కుత్బుల్లాపూర్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని గణేష్‌నగర్‌లో చెత్త కుప్పలు, పిచ్చి మొక్కలు, కుత్బుల్లాపూర్ డివిజన్‌లో పారిశుధ్య నిర్వహణ అధ్వానం అనే శీర్షికన ఈ నెల 20వ తేదీన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఉప కమిషనర్ నర్సింహ ఆదేశాలతో అధికారులు, సిబ్బంది మంగళవారం చెత్తకుప్పలను తొలగించడంతో పాటు పిచ్చి మొక్కలను పూర్తిగా తొలగించారు. సమస్యను పరిష్కరించేందుకు సహకరించిన 'ఆంధ్రజ్యోతి'కి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. .



ఐలయ్యకు ఆహ్వానపత్రిక అందిస్తున్న దళిత నాయకులు

రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

జీడిమెట్ల, జనవరి 21(ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్యగౌడ్ అన్నారు. బహుజనసేన ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాజ్యాంగ పరిరక్షణ సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ దళితసేన అధ్యక్షుడు జేమ్స్, దళిత సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు అమర్‌బాబు, ఆంజనేయులు, జనార్ధన్‌లు ఐలయ్యను కలిసి ఆహ్వానపత్రికను అందించారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, భారత రాజ్యాంగాన్ని పాఠ్యపుస్తకాలలో చేర్చి భారత పౌరులకు రాజ్యాంగ స్ఫూర్తిని కలిగించాలని ఈ సందర్భంగా వారు కోరారు.



కావ్య ఎవెన్యూ కాలనీలో నూతన రోడ్లను ప్రారంభిస్తున్న కొలన్ వీరేందర్‌రెడ్డి

డివిజన్ అభివృద్ధికి అండగా ఉంటా

- కార్పొరేటర్ కొలన్ వీరేందర్‌రెడ్డి

దుండిగల్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : నిజాంపేట్ కార్పొరేషన్ బాచుపల్లి గ్రామ పరిధిలోని 18వ డివిజన్ కావ్య ఎవెన్యూ కాలనీ, నందనవనం కాలనీల్లో కార్పొరేటర్ కొలన్ వీరేందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డితో కలిసి నూతన రోడ్లను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 డివిజన్ అభివృద్ధికి ఎల్లవేళలా అండగా ఉంటామని, ప్రభుత్వం అభివృద్ధికి ఎల్లప్పుడూ తోడ్పాటును అందిస్తుందన్నారు. ఈ రోడ్ల ప్రారంభోత్సవంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలన్ గోపాల్‌రెడ్డి, కార్పొరేటర్లు చిట్ల దివాకర్, సురేష్‌రెడ్డి, ఆగం పాండు, నాయకులు కొలన్ రాజశేఖర్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, రాజేందర్‌తో పాటు కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు, సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నా : ఎమ్మెల్యే



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

దుండిగల్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నామని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. మంగళవారం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లిలోని 1, 15, 17, 19, 20 డివిజన్లలోని పలుకాలనీల్లో రూ.4.19 కోట్లతో నూతనంగా చేపట్టనున్న సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, వాటర్ పైప్‌లైన్ పనులకు కార్పొరేటర్లు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా గత పదేళ్ల కాలంలో నిజాంపేట్ కార్పొరేషన్‌ను కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి చేసి, మోడ్రన్ కార్పొరేషన్‌గా తీర్చిదిద్దామని అన్నారు. రానున్న రోజుల్లో జిల్లాలోని ఆదర్శవంతమైన కార్పొరేషన్‌గా తీర్చిదిద్దడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నాం అన్నారు. ఈ అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో కమిషనర్ సాబేరు అలీ, డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్, కార్పొరేటర్లు ఆగం రాజు, కాసానిసుధాకర్, గాజుల సుజాత, రాఘవేంద్ర రావు, బాలాజీ నాయక్, జ్యోతి, కో-ఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతి, సలీమ్, మహిళా అధ్యక్షురాలు అర్పిత, నాయకులు సాంబశివరెడ్డి, స్వామి, అజయ్, ప్రదీప్, బీఆర్ఎస్ నాయకులు, కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూమ్‌ల సముదాయంలో నీటి బోరు

దుండిగల్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : దుండిగల్ మున్సిపాలిటీ డీ పోచంపల్లి డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో నీటి ఎద్దడి నివారణకు స్థానిక కౌన్సిలర్ వనితా శ్రీనివాస్‌రెడ్డి సూచనల మేరకు నూతన బోరు మోటారు ఏర్పాటు చేసి, మంగళవారం మేడ్చల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, ప్రజా సమస్యలపై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో 7వ వార్డు కౌన్సిలర్ రామ్ గౌడ్, దుండిగల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ జక్కుల మలేష్ యాదవ్, డబుల్ బెడ్‌రూమ్ వాసులు ఉన్నారు.



బోరునీటిని ప్రారంభించిన గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డి

విచ్చలవిడిగా అక్రమ షెడ్లు నిర్మాణం



అన్నపూర్ణ దేవాలయం సమీపంలో వెలిసిన షెడ్డు

గాజులరామారం, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : గాజులరామారంలో అక్రమంగా విచ్చలవిడిగా షెడ్లు వెలుస్తున్నా, మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదు. యజమానులు ఇచ్చే లంచాలు తీసుకుని అధికారులు మిన్నకుంటున్నారని స్థానికులు మండిపడుతున్నారు. అన్నపూర్ణ దేవాలయం సమీపంలో ఈమధ్యకాలంలో భారీ షెడ్డు వెలిసింది. అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని దేవేందర్‌నగర్ కాలనీవాసులు తెలుపుతున్నారు.



సదస్సును ప్రారంభిస్తున్న జేఎన్‌టీయూ ఇన్‌చార్జి వీసీ బాలకిష్టారెడ్డి

ఫార్మా రంగానికి ఉజ్వల భవిష్యత్తు

- జేఎన్‌టీయూ ఇన్‌చార్జి వీసీ బాలకిష్టారెడ్డి

హైదరాబాద్ సిటీ, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): ఫార్మాస్యూటికల్ రంగానికి ఉజ్వల భవిష్యత్తును అందించడంలో యంగ్ ప్రొఫెషనల్స్ కీలకపాత్ర పోషిస్తున్నారని, త్వరలోనే ఇండియన్ ఫార్మా మార్కెట్ 130 బిలియన్ డాలర్లకు చేరువ కానుందని జేఎన్‌టీయూ ఇన్‌చార్జి వైస్‌చాన్స్‌లర్ డాక్టర్ బాలకిష్టారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. 'ఇన్నోవేషన్స్ ఇన్ ఫార్మా- హౌ యంగ్‌లీడర్స్ కెన్ డ్రైవ్ చేంజ్' అంశంపై జేఎన్‌టీయూ ఆడిటోరియంలో మంగళవారం ఏర్పాటు చేసిన జాతీయ సదస్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆవిష్కరణ, నాయకత్వం, సహకారం వంటి అంశాలలో నిపుణులతో మార్గదర్శకత్వం పొందడానికి ఈ సదస్సు వేదికగా నిలిచిందన్నారు. వినూత్న ఆలోచనలు, నాయకత్వ లక్షణాలు కలిగిన యువత భవిష్యత్తులో సరికొత్త అవకాశాలను కనుగొనాలని పిలుపునిచ్చారు. జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో అవగాహన ఒప్పందా(ఎంఓయూ)లను కుదుర్చుకోవడం ద్వారా విద్యార్థులకు ఆయా పరిశ్రమల్లో తమ ప్రతిభను ప్రదర్శించే అవకాశాలు లభిస్తాయన్నారు. ప్రపంచానికి అవసరమైన సరికొత్త ఆవిష్కరణలు అందించడంలో పరిశ్రమలతో కలిసి విద్యాసంస్థలు కీలక పాత్ర పోషించాలన్నారు. కార్యక్రమంలో వర్సిటీ రెక్టార్ విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, ఫార్మాస్యూటికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మాజీ అధ్యక్షుడు సురేశ్, అమెరికాకు చెందిన ఆల్బనీ ఫార్మసీ కళాశాల చైర్మన్ టోయిన్ టోఫాడీ, క్రొయేషియాలోని ఫార్మసీ కౌన్సిల్ అధ్యక్షుడు మేస్ట్రోవిక్ అరిజానా తదితరులు పాల్గొన్నారు.

శారీరక శ్రమతోనే ఆరోగ్యవంతమైన జీవితం

- సైబరాబాద్ స్పోర్ట్స్ మీట్‌లో సీపీ అవినాష్ మహంతి



గచ్చిబౌలిలోని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ మైదానంలో నిర్వహించిన 7వ వార్షిక స్పోర్ట్స్ మీట్, గేమ్స్ అండ్ డ్యూటీ మీట్-2025 కార్యక్రమంలో పాల్గొని పావురాన్ని గాల్లోకి ఎగరవేస్తున్న సీపీ అవినాష్ మహంతి, జాయింట్ సీపీ డి.జోయెల్ డేవిస్ తదితరులు

హైదరాబాద్ సిటీ, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్యవంతమైన జీవితానికి నిరంతరం శారీరకశ్రమ ఎంతో అవసరమని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి అన్నారు. మంగళవారం గచ్చిబౌలిలోని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ మైదానంలో నిర్వహించిన 7వ వార్షిక స్పోర్ట్స్ మీట్, గేమ్స్ అండ్ డ్యూటీ మీట్-2025 కార్యక్రమాన్ని జాయింట్ సీపీ డి.జోయెల్ డేవిస్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం సీపీ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది అందరూ క్రీడా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటే ఆరోగ్యకరమైన శరీరంతో పాటు మనసూ ఉత్సాహంగా ఉంటుందన్నారు. ప్రతి రోజూ నడక, పరుగు, ఫుట్‌బాల్ ఆడటం, టెన్నిస్, బ్యాడ్మింటన్, క్రికెట్, స్విమ్మింగ్ వంటివి రోజువారి జీవితంలో శారీరక శ్రమను కలిగిస్తాయన్నారు. ప్రతి ఒక్క రూ శారీరక శ్రమను తమ దినచర్యలో భాగంగా చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రతి ఉద్యోగి ఒక క్రీడా కార్యక్రమంలోనైనా పాల్గొని స్పోర్ట్స్ మీట్‌ను విజయవంతం చేయాలని సీనియర్ అధికారులను కోరారు. ఈ ఏడాది సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యం కోసం వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇలాంటి శిబిరాల్లో వివిధ రకాల ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకోవచ్చని, ముఖ్యంగా ఎంతో ప్రమాదకరమైన క్యాన్సర్ స్క్రీనింగ్‌తో పాటు ఇతర కీలకమైన ఆరోగ్య పరీక్షలు ఈ శిబిరాల్లో చేస్తారన్నారు. ఇలాంటి వైద్య శిబిరాల ద్వారా జీవనశైలి సంబంధిత వ్యాధులతో పాటు ఇతర రోగాల నుంచి పోలీసు సిబ్బందిని, వారి కుటుంబ సభ్యులను రక్షించవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా హెల్త్ చెకప్‌లు చేసుకునేందుకు ప్రాధాన్యతనివ్వాలని కమిషనర్ అవినాష్ మహంతి కోరారు. స్పోర్ట్స్ మీట్‌లో భాగంగా నిర్వహించిన క్రీడల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను అందజేశారు.

మ్యాన్‌హోళ్లపై జాలీ మూతలు అమర్చాలి

గాజులరామారం, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : మ్యాన్‌హోల్స్‌పై జాలి మూతలను ఏర్పాటు చేయాలని రావినారాయణరెడ్డి నగర్-జీ, బీఎన్‌క్లేవ్ రోడ్డు నం.3 వాసులు తెలుపుతున్నారు. వర్షాకాలంలో పై కాలనీల నుంచి వచ్చే వరదనీరు మ్యాన్‌హోళ్లలోకి వెళ్లక ఇళ్లలోకి వస్తున్నాయన్నారు. దీంతో వారాల తరబడి వర్షపు నీరు ఇళ్ల ముందే నిలుస్తోందని తెలిపారు. ఈ రోడ్డుపై ఉన్న మ్యాన్‌హోల్స్‌కు జాలీ మూతలను ఏర్పాటు చేస్తే వర్షపునీరు అందులోకి వెళతాయని కాలనీ వాసులు తెలుపుతున్నారు.